


# నవభూమి

## జిల్లా అనుబంధం

06 సెప్టెంబర్,2025 శనివారం పేజీలు:10

www.epaper.navabhoomi.in




# ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల ప్రోత్సాహం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- క్లస్టర్, మండల స్థాయిలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రణాళిక
- క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచే విద్యార్థులకు స్టేడియంలో ప్రత్యేక శిక్షణ
- ఖమ్మం జిల్లాలో మంచి స్పోర్ట్స్ కల్చర్ వచ్చేలా కృషి
- పాఠశాలలో క్రీడల నిర్వహణపై పిడి, పిఈటి, కోచ్‌లతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 5:** జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాఠశాలలో క్రీడల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిఈటి, కోచ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుపై అధికంగా దృష్టి సారించడం వల్ల క్రీడలు ఆడటం పట్ల విద్యార్థులకు కొంత ఆసక్తి తగ్గిందని అన్నారు. విద్యార్థులు ఫిజికల్ ఫిట్నెస్ తో ఉండటం, క్రీడలు ఆడటం చాలా కీలకమని అన్నారు. జిల్లాలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రతి ఒక్క విద్యార్థికి వారానికి 150 నిమిషాలు ఫిజికల్ యాక్టివిటీ తప్పని సరిగా చేసేలా చూడాలని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులతో ఫిజికల్ యాక్టివిటీ, క్రీడలకు సంబంధించి రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు, డంబెల్స్, ఇతర క్రీడా పరికరాలను పంపిణీ చేశామని అన్నారు. పాఠశాలల్లో ఉన్న ఖాళీ స్థలం, గ్రౌండ్ లెవెలింగ్ స్థానిక సంస్థల సహకారంతో చేపట్టాలని అన్నారు. విద్యార్థులు రెగ్యులర్ గా క్రీడలు ఆడితే చదువులో కూడా బాగా శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లాలో క్లస్టర్, మండల స్థాయిలలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని, పిల్లల మధ్యలో స్నేహ పూర్వక పోటీ పెరిగేలా చూడాలని, ప్రతి విద్యార్థికి క్రీడా స్ఫూర్తి అందాలని అన్నారు. క్రీడా పోటీలలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్న విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్టేడియంలో ప్రత్యేక శిక్షణ అందించి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పంపాలని అన్నారు. మన జిల్లాలో విద్యార్థుల మధ్య స్పోర్ట్స్ కల్చర్ వచ్చేలా కృషి చేయాలని అన్నారు. పాఠశాల కరికులంలో క్రీడలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తరగతుల వారీగా క్రీడల నిర్వహణకు టైం టేబుల్ తయారు చేయాలని, ప్రతి పాఠశాలలో స్పోర్ట్స్ కమిటీ ఏర్పాటుకు మార్గదర్శకాలు సిద్ధం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా క్రీడా శాఖాధికారి సునీల్ రెడ్డి, పి.డి.లు, పి.ఈ.టీలు, స్పోర్ట్స్ స్టేడియం కోచ్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# నేడు బార్ అండ్ రెస్టారెంట్లు బంద్

- పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం క్రైం, నవభూమి, సెప్టెంబర్ 5:** గణేష్ సందర్భంగా ఈ నెల 6న కమిషనరేట్ పరిధిలో మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 6 ఉదయం 6:00 గంటల నుండి సెప్టెంబర్ 7 ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు) మద్యం సరఫరా చేసే బార్ అండ్ రెస్టారెంట్లు, క్లబ్‌లు, హెూటళ్ళు మూసివేయాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్య క్రమం నిర్వహించేందుకు మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



# కార్మికహక్కులు రక్షిస్తేనే కొమరయ్యకు మనమిచ్చే ఘననివాళి

- వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- కొత్తగూడెంలో ఘనంగా కొమరయ్య 29వ వర్ధంతి

**కొత్తగూడెం సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి:** ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్నసాధించుకున్న హక్కులను రక్షించుకుంటూ, నూతన హక్కులు సాదించుకుంటేనే యూనియన్ కొమురయ్యకు మనమిచ్చే ఘన నివాళి అని, ఆ దిశగా యూనియన్ కార్యకర్తలు కార్మికుల పక్షాననిలబడి పోరాడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు మనుబోతుల కొమురయ్య 29వ వర్ధంతిని ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం రుద్రంపూర్ ఏరియాలో నూతనంగా ఏర్పాటుచేసిన కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కార్మికవర్గానికి కొమురయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని, నేడు కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక కొమురయ్య పోరాటం, త్యాగం ఉందని కొనియాడారు. సింగరేణిలో ఎనిమిది గంటల పనివిధానాన్ని సాధించిన ఘనత కొమురయ్యదేనన్నారు. విచ్చలవిడిగా కొనసాగుతున్న కాంట్రాక్టు విధానాన్ని కొమురయ్య పోరాటాల ఫలితంగానే వెనక్కు పంపించగలిగాడని, ఆనాడు బావుల్లో పనిచేసే మహిళా కార్మికులకు సర్ఫేస్ ఉద్యోగాలు కల్పించడంలో, పది సంవత్సరాలలోపు పిల్లలతో పనిచేయించుకునే విధానాన్ని వ్యతిరేకించిబాల కార్మిక వ్యవస్థకు అనాడే స్వస్థిపలికించాడని కొనియాడారు. రేగే, జాదవ్ కమిటీల



ద్వారా, ముజుందాస్, దాస్గుప్తా, రఘునాథ్ రెడ్డి అవార్డుల ద్వారా, పలు జాతీయ వేతన ఒప్పందాలు, సమ్మెపోరాటాల ద్వారా కార్మికులకు ఎన్నో హక్కులు సాధించినపెట్టిన ఘనత కేవలం కొమురయ్యకే దక్కుతుందని పేర్కొన్నారు. నేటి పాలకులు, యాజమాన్యాలు తిరోగమనరీతిలో పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణవైపు పయనిస్తూ కార్మికులను కష్టాల్లోకి నెట్టుతున్నారని, వారి విధానాలకు చరమగీతం పాడటానికి సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరగబోయే పోరాటాలు, ఉద్యమాల్లో కార్మికులు పాల్గొని సింగరేణి సంస్థను కాపాడుకోవాలని, కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రంపై తిరగబడి హక్కులు, చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్రకమిటీ నాయకులు జి వీరాస్వామి, వైవి రావు, జి వీరాస్వామి, వంగ వెంకట్, వి. మల్లికార్జున్, ఎస్ వి రమణమూర్తి, ఎస్ సుధాకర్, జె గట్టయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కిష్టాఫర్, ఎస్ నాగేశ్వర్రావు, సముద్రాల సుధాకర్, హుమాయూన్, కృష్ణయ్య, సందెబోయిన శ్రీనివాస్, తోట రాజు, కొమురయ్య కుటుంబ సభ్యులు డాక్టర్ శైలజ, సాత్విక్, పాల్గొన్నారు.

# భద్రాచలంలో లాడ్జిలో ఆత్మహత్య
## పాల్పడిన ప్రేమ జంట




**భద్రాచలం ఆగస్టు 5 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం పట్టణంలోని కరకట్ట సమీపంలో గల ఒక ప్రైవేట్ లాడ్జిలో ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడ్డారు. బాలికది అశ్వాపురం మండలం పాములపల్లి, యువకునిది ఆంధ్రప్రదేశ్లోని కుక్కునూరు మండలం రావిగూడెం గ్రామానికి చెందిన రవిగా గుర్తించారు. ఇద్దరు గురువారం లాడ్జి రూమ్ అద్దెకు తీసుకోగా, శుక్రవారం ఉదయం అపస్మారక స్థితిలో ఉన్న ఇద్దరిని చూసిన లాడ్జి సిబ్బంది హుటాహుటిన ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. యువకుడు అప్పటికే మరణించాడని వైద్యులు తెలిపారు. బాలిక చికిత్స పొందుతూ మృతి చెందింది. యువకుడి వయసు 34 సంవత్సరాలు కాగా, బాలిక వయసు 16 సంవత్సరాలు కావడం విశేషం. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్నారు. వీరిద్దరూ క్రిమి సంహారక మందు సేవించినట్లు తెలిసింది. రవికి వివాహం జరిగి ముగ్గురు ఆడపిల్లలు ఉన్నట్లుగా తెలిసింది.

# పాల్వంచలో పలుప్రాంతాల్లో జరిగిన అన్నదానం

### కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

**పాల్వంచటౌన్ సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాల్వంచ పట్టణం పరిధిలోని నవభారత్ గాంధీ నగర్ లో జరిగిన అన్నదానం కార్యక్రమంలో, జగ్గు తండా లో జరిగిన అన్నదానం కార్యక్రమంలో, పాత పాల్వంచలో జరిగిన అన్నదానం కార్యక్రమంలో పాల్వంచ మండలం పరిధిలోని కేశవాపురం లో జరిగిన అన్నదానం కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ,డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు ఎర్రం శెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, వై.వెంకటేశ్వరరావు, పైడిపల్లి మహేష్,మాలోత్ కోటి నాయక్, బానోతు బాలు నాయక్, దేవి,గంధం నరసింహారావు,అల్లం సత్యనారాయణ, గంధం సతీష్, జగ్గు తండా బాలు తదితరులు పాల్గొన్నారు





# మట్టిలో మెరిసిన బంజారా అపూర్వ సహోదరులు

- అన్నదమ్ములు ఇద్దరికీ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు
- విశ్వశాంతిలో మెరిసిన మరో ఆణిముత్యాలు





**ఇల్లెందు రూరల్ సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి:** చిన్న నాడే తండ్రి మరణించాడు. తల్లి కూలి పనులకు వెళ్తూ, తమకు ఉన్న కొద్ది పాటి భూమిలో వ్యవసాయ పనులు చేసుకుంటూ ఎంతో కష్టపడి తన కుమారులను చదివించింది. ఆ ఇద్దరు కుమారులు కూడా తమ తల్లి పడే కష్టాలను కళ్ళారా చూసి, తాము ఎలాగైనా బుద్ధిగా చదువుకుని తమ తల్లిని సుఖ పెట్టాలని చిన్ననాడే తలచి, ఆ దిశగా అడుగులు వేసి, నేడు ప్రయోజికులై పలువురికి ఆదర్శంగా నిలిచారు ఆ బంజారా అపూర్వ సహోదరులు. మట్టిలో బంగారంలా మెరిశారు. వినాయక చవితి నవరాత్రుల్లో భాగంగా తమ గ్రామంలో అన్న సంతర్పణ ఖర్చు మొత్తం కూడా ఆ ఇద్దరు సోదరులే భరించి శభాష్ అనిపించుకున్నారు. తమ కుమారులను చూసి ఆ తల్లి కళ్ళ వెంట ఆనంద భాష్పాలు వచ్చాయి. తల్లి తండ్రులకు ఇంత కంటే ఏమి కావాలి. ఆ ఇద్దరు పిల్లలు నా కుమారులే అని గ్రామంలో చెప్పుకునే స్థాయికి ఎదిగినందుకు ఆ తల్లి ఎంత మురిసి పోతుందో కదా.! ఆ అపూర్వ సహోదరులది ఎక్కడో కాదు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం చల్లసముద్రం ఏరియాలోని ఆంజనేయపురం గ్రామం. భూక్యా బిల్లా (లేటు) – మాంగిని దంపతులకి భూక్యా అశోక్, భూక్యా ప్రసాద్ అనే ఇద్దరు కుమారులు. ఈ ఇద్దరు కుమారులు చిన్నప్పుడే తండ్రి మరణించాడు. తల్లి మాంగిని ఎంతో కష్టపడి తమ ఊరికి సమీపంలో ఉన్న ముకుందాపురం గ్రామంలోని విశ్వశాంతి విద్యాలయం లో 10వ తరగతి వరకు చదివింది. పేరుకే విశ్వశాంతి విద్యాలయం ప్రైవేటు పాఠశాల, ఫీజుల విషయంలో అతి తక్కువగా ఉండటం వలన ఆ తల్లి తన ఇద్దరు పిల్లలను ఆ పాఠశాలలో చదివించ గలిగింది. అంతే కాకుండా విశ్వశాంతి విద్యాలయం లో చదివిన అనేక మంది విద్యార్థులు మంచి మంచి ఉద్యోగాల్లో స్థిరపడుతున్న విషయం తెలిసిన ఆ తల్లి తన కుమారులకు కూడా మంచి ఉద్యోగాలు రావాలని ఎన్నో కలలు కంటూ ఆ పాఠశాలలో చదివించింది. తన తల్లి నమ్మకాన్ని వమ్ము చేయలేదు ఆ ఇద్దరు కుమారులు. మంచి ఉన్నత చదువులు చదివిన ఆ ఇద్దరు కుమారుల్లో పెద్ద కుమారుడు భూక్యా అశోక్ తపాలా శాఖ ఆర్ ఎం ఎస్ హైదరాబాద్ డివిజన్ లో ఎంటిఎస్ ఉద్యోగం సాధించాడు. చిన్న కుమారుడు భూక్యా ప్రసాద్ సి ఆర్ పి ఎఫ్ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించాడు. ఒకే ఇంట్లో ఇద్దరు కుమారులు కూడా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించడం విశేషం. ఆ ఇద్దరిని చూసిన ఆ కుటుంబం, బంధు మిత్రులే కాదు, ఆ గ్రామం ఎంత మురిసి పోతుందో కదా! వారిని ఆదర్శంగా తీసుకుని మరికొందరు మంచిగా చదువుకునేందుకు ఎంతో దోహదపడుతుందని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు

# కొమురయ్య సేవలు చిరస్మరణీయం

- సిపిఐ కార్యదర్శి సయ్యద్ సలీం

**అశ్వారావుపేట టౌన్ సెప్టెంబర్ 5 నవభూమి:** సిపిఐ అశ్వారావుపేట మండల సమితి ఆధ్వర్యంలో సయ్యద్ మియా జానీ భవన్లో మనుబోతుల కొమరయ్య 29వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ మనుబోతుల కొమరయ్య ఎన్నో ప్రజా ఉద్యమాలలో, ఏఐటియుసి ఉద్యమాలలో క్రియాశీలక పాత్ర పోషించారని, సింగరేణి లో యూనియన్ ఏర్పడడానికి ఎంతో కృషి చేశారని, సామాన్య వ్యక్తి స్థాయి నుండి సిపిఐ, ప్రజా సంఘాలలో జాతీయ నాయకునిగా ఎదిగిన ఆయన ప్రస్థానం స్ఫూర్తిదాయకమన్నారు. కొమురయ్య సింగరేణిలో కార్మిక సంఘం నిర్మించి కార్మికుల అందరిని ఒకే గొడుగు కిందికి తీసుకురావాలని సంకల్పంతో 1942 మే 1న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ స్థాపించిన వారిలో ఒకరిగా యూనియన్ ద్వారా కార్మిక వర్గ శ్రేయస్సుకు నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి కొమరయ్య అని కొనియాడారు. ఆయన పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకొని మనమందరం ముందుకు నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు గన్నిన రామకృష్ణ, సిపిఐ అశ్వారావుపేట మండల కార్యదర్శి వగ్గెల అర్జునరావు, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ



కార్యదర్శి సయ్యద్ జాకీర్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి జక్కం బలరాం, ఏఐటియుసి ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ముత్తు, ఏఐటియుసి లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్కే లాలు, పి చిన్నారావు, ఎస్.కె నాగు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గద్ద సూర్యకుమారి, పాలవలస రోహిణి, యువజన సంఘం నాయకులు కలపాల రమేష్, దూదిగం విజయ్, రాజేష్, సిపిఐ నాయకులు సత్యనారాయణ మరియు సిపిఐ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# మండల విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం

## ■ పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే వెంకట్రావు





**భద్రాచలం ఆగస్టు 5 నవభూమి ప్రతినిధి:** నేడు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారం శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవ వేడుకలు మండల విద్యావనరుల కేంద్రం, భద్రాచలం మండల విద్యాశాఖ అధికారి టి రమ అధ్యక్షతన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న భద్రాచల శాసనసభ్యులు తెల్ల%శీ% వెంకట్రావు మాట్లాడుతూ పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తికి వన్నె తీసుకు వచ్చిన మహనీయుడు సర్వేపల్లి అని కొనియాడారు. సాధారణ ఉపాధ్యాయుని స్థానం నుండి అత్యున్నతమైనటు వంటి రాష్ట్రపతి స్థాయి వరకు ఎదిగిన మహనీయుడు సర్వేపల్లి అని ఉపాధ్యాయులందరూ వీరిని ఆదర్శంగా తీసుకుని విద్యాభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. తను డాక్టర్ గా ఉన్నత స్థితిలోకి రావడానికి తనకు చిన్ననాటి నుండి చదువు చెప్పిన ఉపాధ్యాయులని గుర్తుచేసుకొని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశిష్ఠ అతిథిగా పాల్గొన్న మండల పరిషత్ అభివృద్ధి అధికారి నారాయణ మాట్లాడుతూ గురువును మించిన దైవం లేదని, తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు మాత్రమే జ్ఞానాన్ని ఇవ్వగలిగిన స్థాయి కలిగిన వారని కొనియాడారు. భద్రాచలం మండలం విద్యాభివృద్ధిలో ముందు ఉంచడానికి ప్రయత్నిస్తున్న మండల విద్యాశాఖ అధికారి రమ యొక్క సేవలను కొనియాడారు. మండల విద్యాశాఖ అధికారి రమ మాట్లాడుతూ భద్రాచలం మండలం అన్ని విద్యాపరమైన విషయాలలో ముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నామని అభివృద్ధికి సహకరిస్తున్న శాసనసభ్యులు కి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. ఉపాధ్యాయులు మరింత అంకితభావంతో పనిచేయడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే భద్రాచలం మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలో ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించబడిన ఏడుగురు ఉపాధ్యాయులు బి.రమాదేవి, కె. పాపయ్య, ఏ. బ్రహ్మేశ్వర రావు, కె. కరుణ్ కుమార్, టి, ఏడుకొండలు, కె వి ఎస్ మూర్తి, జి జాన్సన్. లను శాసన సభ్యులు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికారి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పద్మజ, శ్రీనివాసరావు, టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్ , పి ఆర్ టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధనుకొండ శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు మేరి రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కాంతారావు శ్రీనివాస్ రావు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మండలంలోని ఉపాధ్యాయులు, సీసీఓ బేబీ కుమారి, సిఆర్పిలు రామకృష్ణ,గోపి పాల్గొన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతోను మరియు షీల్డ్ తోను ఘనంగా సత్కరించడం జరిగింది.

# డాక్టర్ మద్దిశెట్టిని అభినందించిన అరెం రామయ్య



**జూలురుపాడు,సెప్టెంబర్ 05 (నవభూమి ప్రతినిధి)-** పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారి గా సేవలు అందించి పదవీ విరమణ పొందిన అనంతరం విద్యా రంగంలో విశిష్ట సేవలకు గాను పలు ప్రతిష్టాత్మక అవార్డులు సొంతం చేసుకున్న డాక్టర్ మద్దిశెట్టి వెంకటేశ్వర రావు అభినందనీయుడని సింగరేణి విశ్రాంత ఇంజనీర్, ప్రముఖ తెలుగు దేశం పార్టీ నాయకుడు అరెం రామయ్య కొనియాడారు. జూలురుపాడు పాఠశాలకు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు, గుర్తింపు తెచ్చిన డాక్టర్ మద్దిశెట్టిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. తన మిత్రమండలి తో కలసి మండల పరిధిలోని పాపకొల్లులో మద్దిశెట్టి స్వగృహం జరిగిన కార్యక్రమం లో పాల్గొని శాలువా పూలమాలలతో సన్మానించి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తు పాఠశాల గదిలో నిర్మితమౌతుందన్నారు.దానికి ఉపాధ్యాయుడు మార్గ దర్శకుడని అన్నారు.మన గురించి మనం ఆలోచించుకోవడంలో సహాయ పడే వారే నిజమైన ఉపాధ్యాయులని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చెప్పిన మాటలు అక్షర సత్యమని అటువంటి ఉపాద్యాయ వృత్తిని చేపట్టి ఎన్నో అవార్డులు,పురస్కారాలు పొందిన మద్దిశెట్టి మన పాఠశాల పూర్వ విద్యార్థి కావడం గర్వకారణమని ప్రశంసించారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న తెలంగాణ మలి దశ ఉద్యమకారుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నరసింహారావు మద్దిశెట్టి దంపతులను సన్మానించారు. ఆయన మాట్లాడుతూ అజ్ఞానపు చీకట్లు తొలగించి జ్ఞానమనే వెలుగులోకి నడిపించే గురువు దైవ సమానుడని అన్నారు. గురువు లేని విద్య గుడ్డి విద్య అని వేమన చెప్పినట్లు భౌతికంగా చూపు లేనివాడు వస్తువులను ఏ విధంగా దర్శించలేడో గురువు లేనివాడు విజ్ఞానాన్ని యధాతథంగా గ్రహించలేడని అన్నారు. గురువు నిత్య విద్యార్థిగా ఉంటూ తన అనుభవాన్ని జోడిస్తూ బోధించే విద్య ద్వారానే విద్యార్థి విజయం సాధిస్తాడని తెలిపారు.మహెూన్నత ఉపాధ్యాయ వృత్తిని చేపట్టిన మద్దిశెట్టి మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో పాత్రికేయులు మోదుగు ప్రభాకర్, షేక్ సిద్దిక్,మోదుగు ఆదమ్ పాల్గొన్నారు.

# విత్తన సేకరణలో ప్రథమ బహుమతి

**జూలురుపాడు,సెప్టెంబర్ 05 (నవభూమి ప్రతినిధి)** భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్ పాఠశాల విద్యార్థులకు విత్తన సేకరణ అనే అంశం పై పోటీ నిర్వహించారు. ఆ పోటీలలో 156 రకాల విత్తనాలను సేకరించి మండల స్థాయిలో జులూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. అందుకుగాను శుక్రవారం ఉపాద్యాయ దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ చేతుల మీదుగా ఐదువేల రూపాయలు నగదు పురస్కారం, మెమొంటో తో పాటు ప్రశంస పత్రాన్ని పాఠశాల ఉపాధ్యాయులు శాంత కుమారి అందుకున్నారు. ఈ సంధర్భంగా పలువురు విద్యార్థులను, ఉపాధ్యాయ సిబ్బందిని అభినందించారు.



# విశ్వశాంతిలో ఘనంగా టీచర్స్ డే , విద్యార్థులే ఉపాధ్యాయులై మైమరిపించారు

**ఇల్లెందు రూరల్ సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి:** ఇల్లెందు మండలంలోని ముకుందాపురం విశ్వశాంతి విద్యాలయం లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పాఠశాల మేనేజ్మెంట్, ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు స్వయం పాలనా దినోత్సవంలో భాగంగా ఉపాధ్యాయులుగా ఎంతో చక్కగా రాణించారు. రోజంతా తరగతుల వారిగా పాఠాలు బోధిస్తూ, విద్యార్థులను క్రమశిక్షణతో ఉంచారు. మంచిగా బోధించిన వారికి బహుమతులు కూడా ఇవ్వనున్నట్లు పాఠశాల మేనేజ్మెంట్ తెలిపింది. ఈ కార్యక్రమంలో విశ్వశాంతి విద్యాలయం కరస్పాండెంట్ తుమ్మలపల్లి ప్రసాద్, ప్రిన్సిపాల్ తుమ్మలపల్లి రమాదేవి, ఉపాధ్యాయులు ఎం. రామారావు, సురేష్, వీరన్న, సంతోష్, ఫర్జానా, సువానా, సాల్మా, రోజా రాణి, చాముండేశ్వరి, రిబ్కామణి, కళ్యాణి, మధుమతి తదితరులు పాల్గొన్నారు.











# సుల్తాన్‌పల్లిలో భారీగా పలికిన లడ్డువేలం పాట

**రాజేంద్రనగర్ నవభూమి ప్రతినిది-** సెప్టెంబర్ 05. మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో గణపయ్య వేల పాటలో 1,60,000కు యాటకారి హరి హరిచందన్ గణపయ్య లడ్డును వేలంపాటలో దక్కించుకున్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో శుక్రవారం ప్రగతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాధుని నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిమజ్జనం రోజు ఏర్పాటు చేసిన వేలంపాటలు ఒక లక్ష అరవై వేలకు యాటకార హరిచందన్ ముదిరాజ్ తండ్రి వేటకారి శ్రీరాములు ముదిరాజ్ దక్కించుకున్నారని తెలిపారు.

# ఐటీడీఏ గిరిజన భవన్‌లో ఘనంగా గురుపూజోత్సవ కార్యక్రమం

## ■ పలువురు ఉపాధ్యాయులను సన్మానించిన ఐటీడీఏ పిఓ

**భద్రాచలం ఆగస్టు 5 నవభూమి ప్రతినిధి:** ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, గిరిజన విద్యార్థినీ విద్యార్థులను మట్టిలో మాణిక్యాలను వెలికి తీసే గురుతర బాధ్యత మీపై ఉందని, మీరిచ్చే సలహాలు, సూచనలు, మీ యొక్క ప్రత్యేక శ్రద్ధ గిరిజన విద్యాలయాల బలోపేతానికి ఉపకరిస్తుందని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. శుక్రవారం నాడు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గిరిజన భవన్లో నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకలో పిఓ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి, రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యకు సంబంధించిన అంశాలను కవిత రూపంలో తెలియజేశారు. విద్యార్థుల ఊహలకు ఊపిరిలుదుతూ ఉన్నత స్థానాలను చేరేలా వారిని ఉత్సాహపరిచే ఉపాధ్యాయులందరికీ విద్యార్థులకు గుణ గుణాలు గుర్తిస్తూ గుణాత్మకమైన విద్య వైపు గురిపెడుతూ గమ్యాన్ని చేరేలా గతి శక్తినిచ్చే గురువులందరికీ విద్యార్థుల సాధక బాధలు తెలుసుకుంటూనే సమాజం పట్ల బాధ్యతగా బ్రతికేలా తీర్చిదిద్దే బోధకులు అందరికీ అధ్యాయాలను అభ్యంతరాలను అర్థవంతంగా పరీక్షల్లో ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణులు అయ్యేలా ఉపకరించే అధ్యాపకులు అందరికీ ఆచరణాత్మక అంశాలను అచ్చులు పదేలా అందిస్తూ అడిగాదు అండగా ఉండే ఆచార్యులు అందరికీ సగటు మనిషి జీవిత సారాన్ని తమ విషయ పరిజ్ఞానంతో సానబెట్టి సారవంతంగా సముచితంగా చేసే సార్లు అందరికీ విద్యార్థుల మేధా సంపత్తిని పదును పెడుతూ అంతర్లీన ప్రతిభను మేలుకొలుపుతూ తిరిగి లేని శక్తుల ప్రతి ఒక్కరిని తయారు చేసే మేడం లందరికీ తమపై తల్లిదండ్రులు ఉంచిన నమ్మకాన్ని తప్పునట్లు వారి తనయులను తిరిగి లేని శక్తిగా టీచర్లు అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన మాట్లాడుతూ నా వంశం అమ్మమ్మ తాతయ్య,తన తల్లిదండ్రులు ఇరువురు ఉపాధ్యాయులేనని, మా సొంత అక్క లెక్చరర్ మరియు నాసోదర్యచారిని ఉపాధ్యాయురాలేనని పూర్తిగా ఉపాధ్యాయ వృత్తిపై చిన్ననాటి నుంచే తనకు పూర్తి అవగాహన ఉందని అన్నారు. గతంలో ట్రైనింగ్ పీరియడ్ సమయంలో విద్య, వైద్యంపై పరిశీలన చేయడం జరిగిందని, తాను జాయింట్ కలెక్టర్ గా ఉన్న సమయంలో పలుచోట్ల విద్యా ప్రగతికి సంబంధించి ప్రయోగాలు కూడా చేశానని తెలిపారు. ఐటీడీఏ పీవో గా పని చేస్తే, అనేక అంశాలు తెలుసుకునే అవకాశం ఉందని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, గురుకులాలు, జిపిఎస్ పాఠశాలల్లో గురుకుల కాలేజీలను కలిపి 35వేల మంది పిల్లలు విద్యను అభ్యసిస్తున్నారని, గిరిజన విద్య బలోపేతం కావడానికి మీ అందరి సహకారంతోటే ఏ ప్రోగ్రాం చేసిన అది మీ ద్వారానే పోవాలి అది తప్పనిసరిగా పిల్లలకు అందే విధంగా ఉద్దీపకం ప్రవేశపెట్టడం జరిగిందని దాని ద్వారా మంచి రిజల్ట్స్ వచ్చాయని, ప్రాథమిక విద్యలో పునాది గట్టిగా పడితేనే అది హై స్కూల్ లెవెల్లో గాని పై చదువులో కూడా తీసుకెళ్లేది ప్రైమరీ ఎడ్యుకేషన్ కాబట్టి అది మనం బాగు చేసుకుంటే మనకు మంచి రిజల్ట్ వస్తాయని ఉద్దేశంతో క్రమశిక్షణతో విద్యాబుద్ధులు నేర్పిస్తే మన పిల్లలకు కూడా మంచిగా ఉంటుందని అన్నారు. హై స్కూల్ లెవెల్ లో చదివే విద్యార్థులకు విద్య అనేది బలోపేతం అవుతుందని అది దృష్టిలో పెట్టుకొని ఇటువంటి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో నమ్మకముతో బడులకు పంపిస్తారని, అక్కడున్న టీచర్స్, సిబ్బంది వారిని తమ సొంత పిల్లల వలె కంటికి రెప్పలా కాపాడుతూ చూసుకోవాలని అన్నారు. సమాజంలో మనం అందరితో అనగా ఇంజనీర్స్, డాక్టర్స్ అవసరం పడ్డప్పుడే మనము వారితో కనెక్ట్ అవుతారని, పుట్టిన ప్రతి ఒక్క బాబు గాని పాప గాని మెజార్టీ భాగము వాళ్ళ యవ్వనం వాళ్ళ పరిస్థితి ఏదైనా ఉందంటే అది విద్యాశాఖ మాత్రమే అని, పిల్లలు ఏమీ తెలియని పసిపిల్లలను తల్లిదండ్రులు ఎక్కడి నుంచో తీసుకువచ్చి మన పాఠశాలల్లో చేర్పిస్తారని వారికి విద్యాబుద్ధులు నేర్పించి ఎవరెస్టు శిఖరం ఎక్కించే స్థాయికి వాళ్ళకు జ్ఞానాన్ని అందించి వాళ్ల ఉన్నతమైన స్థానాలకు తీసుకెళ్లడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులందరికీ మరి ఒకసారి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 116 ఇన్స్టిట్యూషన్లకు మెడికల్ కిట్లు అందించారు. ఆశ్రమ పాఠశాలలు, పదవ తరగతి నూటికి నూరు శాతం పరీక్షా ఫలితాలు సాధించిన ఆయా పాఠశాలల హెడ్మాస్టర్ లను, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఉత్తమ టీచర్లుగా ఎంపికైన వారికి పురస్కారాలు అందజేశారు. అదేవిధంగా టీచర్స్ డే సందర్భంగా ఉద్దీపకం టు రూపకల్పనలో సహాయ సహకారాలు వార్డెన్లకు ప్రత్యేకంగా పురస్కారాలను అందజేశారు. బిఈడి కళాశాల మరియు డి ఈ డి కళాశాలలో 100% ర్యాంకులు సాధించినందుకు లెక్చరర్లకు మెమెంటో శాలువాలతో సత్కరించారు. అనంతరం ప్రాజెక్ట్ అధికారి మరియు డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని ఏసీఎంవోలు ఏటిడిఓ లకు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏసీఎంవో రమేష్, రాములు, ఏటీడీవోలు అశోక్ కుమార్, చంద్రమోహన్, జి సి డి వో అలివేలు మంగతాయారు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ సిబ్బంది, పీఎంఆర్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.











## అన్నపురెడ్డిపల్లి నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఇద్దరు ఎంపిక

### మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ వెల్లడి

**అన్నపురెడ్డి పల్లి సెప్టెంబర్ 5 నవభూమి:** జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. అన్నపురెడ్డిపల్లి మండలము నుండి బి. వెంకటేశ్వర రావు, హిందీ జడ్ పి హెచ్ ఎస్ ఎర్రగుంట, బి. ఈరు, ప్రధానోపాధ్యాయులు, ఎంపిపిఎస్ అన్నదేవం నుండి ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డ్ అందుకున్నారు. అశ్వారావుపేట నియోజక వర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, జిల్లా విద్యాశాఖాధికారి బి. నాగలక్ష్మి చేతులమీదుగా అవార్డు అందుకున్నారని మండల విద్యాశాఖాధికారి ఉండేటి ఆనంద కుమార్ తెలిపారు. అదే విధంగా విత్తనాల సేకరణ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎర్రగుంట ప్రథమ స్థానంలో నిలిచింది. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉండేటి ఆనంద కుమార్ రూ.5 వేల నగదు బహుమతిని, ప్రశంస పత్రాన్ని, జ్ఞాపికను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, కలెక్టర్ జితేష్ వి పాటిల్, డీఈవో బి. నాగలక్ష్మీ అందుకున్నారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ విత్తనాల సేకరణ చేసి, స్వాతంత్ర్య దినోత్సవం రోజున వనమహోత్సవం నిర్వహించినందుకు ప్రత్యేకంగా అభినందించారు.



## పత్తిపై 11 శాతం దిగుమతి సుంకం తగ్గింపు

# నోటిఫికేషన్ రద్దు చేయాలి

### ■ తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్

**కొత్తగూడెం సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి:** కేంద్రం పత్తి దిగుమతి సుంకాన్ని 11 శాతం తగ్గిస్తూ ఇచ్చిన నోటిఫికేషన్ను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ కోరారు. ఇప్పటికే మద్దతు ధర కంటే తక్కువ ధరకు దేశ రైతులు అమ్ముతున్నారని, దిగుమతి సుంకం తగ్గిస్తే మరింత ధర తగ్గి పత్తి దేశ రైతుల ఆత్మహత్యలు పెరిగే పరిస్థితి ఉంది. రైతుల ప్రయోజనాలను కాపాడుతామని పీఎం చెప్పిన మాట బూటకము, అమెరికా పత్తిని మన దేశంలో అమ్ముకోవడానికి మన దేశ దిగుమతి సుంకం 11% తగ్గించడం వల్ల దేశ పత్తి రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుంది. అలాగే దిగుమతి సుంకం తగ్గించడం వల్ల చేపలు పాలు కోళ్ల రైతుల పై తీవ్ర ప్రభావం పడి నష్టపోయే ప్రమాదం ఉన్నది, దేశవ్యాప్తంగా పత్తి సాగుదారులకు మరణ శాసనంగా తెచ్చిన పత్తి దిగుమతి సుంకాన్ని తొలగించాలనే నోటిఫికేషన్ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, దిగుమతి సుంకం తొలగింపు దేశీయ పత్తి ధరపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందనీ రైతులు పండించిన పత్తి ధర ఖచ్చితంగా తగ్గుతుందని, రైతులు మరింత బాధ, అప్పులకు గురవుతారని, ప్రధానమంత్రి మోడీ మాటలు మోసపూరితమని ఆరోపించారు. మన దేశ రైతులకు ఇచ్చే అత్యధిక ప్రాధాన్యత ఇదేనా గత 11 సంవత్సరాలలో మోడీ ప్రభుత్వం పత్తి రైతులకు సి2, 50 శాతం స్వామినాథన్ కమిషన్ సిఫారసుల ప్రకారం ధరను ఎప్పుడూ ఇవ్వలేదన్నారు. 2025 సంవత్సరంలో వ్యవసాయ వ్యయ కమిషన్ ఖరీఫ్ పంటలకు ప్రకటించిన కనీస మద్దతు ధర ప్రకారం పత్తి ధర క్వింటాకు పదివేల 75 రూపాయలు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.7,710 మాత్రమే ప్రకటించి క్వింటాకు రూ.2365 నష్టం కలిగిస్తున్నారని అన్నారు. దేశంలో అత్యధికంగా పత్తి పండించే రైతులే ఆత్మహత్యలకు గురవుతున్నారని ఈ క్రమంలో పత్తిపై దిగుమతి సుంకాన్ని తొలగించడం వల్ల లక్షలాది పత్తి రైతు కుటుంబాల జీవనోపాధి మరింత తగ్గిపోయి ఆత్మహత్యల పరంపర మరింత పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో పత్తి సాగు విస్తీర్ణం దాదాపు 120.55 లక్షల హెక్టార్లు ఇది ప్రపంచంలోని మొత్తం పత్తి విస్తీర్ణంలో దాదాపు 36 శాతం ఉంటుందని పత్తి విస్తీర్ణం పరంగా ప్రపంచంలోనే అతిపెద్ద దేశం అని. రాష్ట్రాలలో,మహారాష్ట్ర పత్తి సాగులో అతిపెద్ద విస్తీర్ణం కలిగి ఉండగా తరువాత గుజరాత్ తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయని పత్తి సాగులో దాదాపు 67 శాతం వర్షాధారంపై ఆధారపడి ఉంటుందన్నారు. అందుకని పత్తి రైతులకు గుదిబండగా మారే విదేశీ పత్తిపై 11 శాతం సుంకాల ఎత్తివేత నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని 2014 ఎన్నికల హామీ ప్రకారం కనీస మద్దతు ధర నిర్ణయించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నోటిఫికేషన్ను వెంటనే ఉపసంహరించుకోవాలని పత్తికి క్వింటాలుకు రూ.10,075 ప్రకటించాలని 2014 సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి మ్యానిఫెస్టోలో రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని. అప్పటికి ప్రభుత్వం దిగి రాకపోతే క్షేత్రస్థాయిలో రైతులను సమీకరించి ఉధృత ఆందోళనలకు మాతోటి కలిసొచ్చే సంఘాలను కలుపుకొని ఆందోళన కార్యక్రమం చేస్తామని తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎట్టి ప్రశాంత్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# నిమజ్జన ఘాట్ల పరిశీలన

**- పోలీస్ అధికారులు సూచనలు**

**- అడిషనల్ డీసీపీ ప్రసాదరావు**







**ఖమ్మం క్రైం, నవభూమి, సెప్టెంబర్ 5 :**గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడంలో భాగంగా ఖమ్మం నగరంలోని కాల్వవోడ్డు, ప్రకాశ్ నగర్ మున్నేరు, ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా వైపు ఉన్న మున్నేరు వద్ద ఏర్పాటుచేసిన నిమర్జన ఘట్లను అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించి, వినాయక విగ్రహా వాహనాల రాకపోకల మార్గలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ మధ్యన సమయంలో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత కట్టుదిట్టం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాహనంలో విగ్రహం వెంట ఇద్దరికి మించి అనుమతి లేదన్నారు. ఎవరైనా ఉన్నట్లు గమనిస్తే వెంటనే వారిని దీప్తి పంపి వేయవలసిన స్థానిక బందోబస్తు పోలీసులుదే అన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# పెద్దమ్మ గుడికి ఘనంగా పంచా అమృతాభిషేకం



**పాల్వంచ టౌన్ సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం(పెద్దమ్మ గుడి )లోశుక్రవారం దేవస్థాన కార్యనిర్వాణాధికారి ఎన్. రజినీ కుమారి ఆదేశాల మేరకు అమ్మవారికి పంచా అమృతములతో వైభవంగా అభిషేకం నిర్వహించారు. ముందుగా మేళ తాళాలకు దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద నుండి అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించిన అనంతరం దేవాలయం లోని అమ్మవారి మూలవిరాట్‌కు పంచా అమృతాలతో అభిషేకం, పంచ హారతులు, నీరాజనం మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ శివాలయం లోని శ్రీ సరస్వతి, అన్నపూర్ణాదేవి అమ్మవార్లకు పంచా అమృతములతో అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈనెల 7న దేవాలయంలో చండీ హెూమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన పాలక మండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవు గాని పాపారావు, పెండ్లి రామిరెడ్డి, సందుపట్ల రమ్య దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు



# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బాలయోగికి ఉత్తమ లెక్చరర్ అవార్డు






**భద్రాచలం ఆగస్టు 5 నవభూమి ప్రతినిధి:** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో తోటమల్ల బాలయోగికి ఉత్తమ లెక్చరర్ పురస్కారాన్ని అందజేశారు. స్థానిక టీఎస్ టూరిజం కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు శ్రీమతి వరలక్ష్మి ఆధ్వర్యంలో రోటరీ కార్యవర్గం ఘనంగా సన్మానించింది. బాలయోగి ప్రస్తుతం భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో హిస్టరీ లెక్చరర్ గా పనిచేస్తున్నారు. గతంలో చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పది ఏళ్ల పాటు హిస్టరీ సివిక్స్ లెక్చరర్ గా, భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 5 ఏళ్ల పాటు హిస్టరీ లెక్చరర్ గా, భద్రాచలం మదర్ థెరిస్సా డిగ్రీ కళాశాలలో ఐదేళ్లపాటు లెక్చరర్ గా, ప్రిన్సిపాల్ గా పని చేశారు.

దాదాపు పాతికేళ్ల పాటు విద్యారంగంలో విశిష్టమైన సేవలు అందించినందుకు గాను తోటమల్ల బాలయోగికి ఈ పురస్కారం లభించింది. తన అపార అనుభవంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు విద్యాలయాల ప్రగతికి కూడా బాలయోగి విశేషమైన సేవలు అందించారు. బాలయోగి ప్రత్యేక అవార్డు పట్ల భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఏ. పద్మావతి, కళాశాల టీచింగ్,నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు ఈ సందర్భంగా అభినందించారు

# పాల్వంచలో పలుప్రాంతాల్లో అన్నదానం

- **కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**






**పాల్వంచటౌన్ సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాల్వంచ పట్టణం పరిధిలోని నవభారత్ గాంధీ నగర్ లో జరిగిన అన్నదానం కార్యక్రమంలో, జగ్గు తండా లో జరిగిన అన్నదానం కార్యక్రమంలో, పాత పాల్వంచలో జరిగిన అన్నదానం కార్యక్రమంలో పాల్వంచ మండలం పరిధిలోని కేశవాపురం లో జరిగిన అన్నదానం కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ,డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు ఎర్రం శెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, వై.వెంకటేశ్వరరావు, పైడిపల్లి మహేష్,మాలోత్ కోటి నాయక్, బానోతు బాలు నాయక్, దేవి,గంధం నరసింహారావు,అల్లం సత్యనారాయణ, గంధం సతీష్, జగ్గు తండా బాలు తదితరులు పాల్గొన్నారు

# దమ్మపేట సొసైటీలో ఒకటే యూరియా కట్ట

- **ఒక యూరియా చాలదు అంటున్న రైతులు**
- **ప్రభుత్వం చొరవతో యూరియా మరింత దిగుమతి చేయాలి**
- **రైతుల్ని ఇబ్బంది పెడితే సహించేది లేదు సొసైటీ వైస్ ప్రెసిడెంట్ ఎర్రప్ప**
- **స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి**



**దమ్మపేట సెప్టెంబర్ 5 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలో రైతులు చాలీచాలని యూరియాతో అనేక ఇక్కట్లు పడుతున్న సందర్భాలు మండలంలో అనేకంగానే ఉన్నాయని రైతులు ఇబ్బంది పట్ల చలించిపోయిన సొసైటీ వైస్ ప్రెసిడెంట్ తెలుగుదేశం పార్టీ నాయకులు కట్టం ఎర్రప్ప. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల దేశానికి వెన్నుముక్కని, రైతులు కంటతడి పెట్టటానికి అధికార ప్రభుత్వం కారణమవుటం సమన్యాసం కాదని మండిపాటుకు గురయ్యారు, అదేవిధంగా దమ్మపేట మండల కేంద్ర పరిసర ప్రాంతాల్లో యూరియా పట్ల రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని,సొసైటీకి కొద్ది మొత్తంలో యూరియాని సరఫరా చేసి రైతులకు సరిచూచమనటం హేయమైన చర్యని,దమ్మపేట ఏజెన్సీ ప్రాంతాల్లో ఎక్కువగా రైతులు ఉన్న నేతృత్వంలో ప్రభుత్వం తక్కువ మొత్తంలో యూరియా బస్తాలు దమ్మపేట కేంద్రానికి దిగుమతి చేయటం సరైన నిర్ణయం కాదని,ప్రభుత్వం రైతులకు ఎప్పుడు ఒకటే యూరియా కట్ట ఇచ్చి సరిచేయాలని సంబంధిత యాజమాన్యానికి సరిదిద్దాల అనటం ఖండిస్తున్నానని సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప తెలిపారు, సంబంధిత శాఖలో అధికారులు సైతం రైతులు ఆగ్రహానికి అధికార యంత్రాంగం పదోన్నతులు నమ్మకాలు కోల్పోతున్నాయని, తప్పుడు ప్రవచనాలు వినపడుతున్న తరుణాల్లో నిందలు పడే అవకాశాలు ఉన్నాయని కొనియాడారు,అదేవిధంగా అధికార ప్రజా ప్రతినిధులు స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ చొరవ తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం నుంచి తన సొంత మండలానికి అయినా ఆ సమతుల్యతంగా యూరియాని దిగుబడి చేసి రైతులకు సమస్యల పట్ల విముక్తి కలిగించాలని కోరారు.

# అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన రామసహాయం నరేష్ రెడ్డి






**తిరుమలయపాలెం నవభూమి సెప్టెంబర్ 05-** పాలేరు నియోజకవర్గం సుబ్లేడు గ్రామ లో ఆదర్శ యూత్ మరియు నెలూట్ల నరేందర్ గారి కమిటీ వారు ఏర్పాటు చేసినటువంటి. శ్రీబిగణేష్ ని నవరాత్రుల పూజ కార్యక్రమంలో పాల్గొన్ని అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీబిగౌబిరామ సహాయం బినరేష్బిరెడ్డి మాట్లాడుతూ అన్నదానం చేయడం సంతోషకరమని యూత్ సభ్యులను అభినందించారు ప్రతి ఒక్కరూ దైవభక్తి అలవర్చుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సొసైటీ డైరెక్టర్ గంధసిరి వీరన్న సంగబత్తుల సుమన్ రెడ్డి వనవాసం నరసింహా రెడ్డి మందడి రవికాంత్ రెడ్డి, గడ్డం కరుణాకర్ రెడ్డి ,గడ్డం అనిల్ రెడ్డి ,గంధసిరి శ్రీనివాస్ గంధసిరి విజయ్ ,బండారు బుచ్చయ్య ,గండమళ్ళ సుందర్ రావు కూరపాటి విజయ్ కుమార్ కమిటీ సభ్యులు మెట్టు శ్రీనివాస్ మోటమరి సాయి మెట్టు నవీన్,మెట్టు సాయి , మెట్టు నారాయణ మెట్టు పవన్ మెట్టు రాకేష్ మెట్టు రుద్ర రాజు ,పోగుల పవన్ కళ్యాణ్ గారు,గండమళ్ళ లక్ష్మయ్య గండమళ్ళ అశోక్ కామల్ల కిరణ్ మెట్టు పవన్ మెట్టు రాకేష్ దమళ్ళ మహేష్ దమళ్ళ అఖిల్ దమళ్ళ నాగరాజు మెట్టు నాగరాజు , తదితరులు పాల్గొన్నారు

# మృతి చెందిన కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేసిన కొప్పుల ఉపేందర్ రెడ్డి






**తిరుమలయపాలెం నవభూమి సెప్టెంబర్ 05-** తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామానికి చెందిన అబ్బనపురి కృష్ణ వేణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని భారత రాష్ట్ర సమితి మండల నాయకులు కొప్పుల ఉపేందర్ రెడ్డి 10,000/-లు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కొప్పుల ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ కృష్ణవేణి కుటుంబానికి తమ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కందాళ క్రాంతి కుమార్ , గ్రామ శాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బాణాల వెంకట్ రెడ్డి, ఏనుగ సురేందర్ రెడ్డి, తిరుమలరెడ్డి రవీందర్ రెడ్డి, పేర్ల నరేష్, సంపత్, జంపాల రమేష్, మందుల ఎల్లయ్య, సౌడొజు రవీంద్ర చారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా క్రిష్ణవేణి కుటుంబం సభ్యులు భారత రాష్ట్ర సమితి నాయకులకు కృతజ్ఞతలు తెలియజేసారు

# విద్యార్థికి తొలి గురువు ఉపాధ్యాయుడు

■ ఘనంగా శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో గురుపూజోత్సవ సంబరాలు



**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 5:** సెప్టెంబరు ఐదున గురుపూజోత్సవం సందర్భంగా స్థానిక మమతా ఆసుపత్రి రోడ్డులోని శ్రీ చైతన్య ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ విద్యార్థిని నిరంతరం కంటికి రెప్పలా కాపాడుకుంటూ కేవలం ఒక చదువులోనే కాకుండా అన్ని రంగాలలో తీర్చిదిద్దేలా ఉపాధ్యాయ చేస్తున్న కృషిని శ్లాఘనీయమని అన్నారు. ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తూ భారతదేశానికి రాష్ట్రపతి పదవిని చేపట్టిన ఘనుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ అని కొనియాడారు. విద్యార్థులు గురువుల పట్ల భక్తి శ్రద్ధ అంకితభావం కలిగి ఉండాలని ఆయన సూచించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య మాటలలో ఉపాధ్యాయుడు దేశానికి వెన్నుముక అని విద్యార్థులందరూ వారు అడుగుజాడల్లో నడవాలని కోరారు. విద్యార్థులు ఉపాధ్యాయులను పూలు పండ్లతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డి జిఎం చేతన్ మాథుర్, కోఆర్డినేటి కృష్ణారావు, ప్రిన్సిపల్స్ టీ .ఎల్. యన్. శర్మ నాగప్రవీణ, ఏడుకొండలు, వైస్ ప్రిన్సిపాల్ రామకృష్ణారెడ్డి, డీన్స్ కె.వి.ఆర్, హరినాద్ రెడ్డి, సత్యనారాయణ, ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్టెమ్‌స్పార్క్‌రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో గురుపూజోత్సవం




**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 5:** స్థానిక శ్రీనగర్ రెజోనెన్స్ స్కూల్ లో ప్రముఖ తత్వవేత్త, భారతదేశ ద్వితీయ రాష్ట్రపతి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఘనంగా టీచర్స్ డే ని కన్నుల పండుగగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఆదికాలం నుండి ఆధునిక కాలం వరకు ఉపాధ్యాయుని పట్ల గౌరవం పెరుగుతూనే ఉందనీ, కావున గురుతర బాధ్యతగా ప్రతి ఉపాధ్యాయుడు తమ బాధ్యతను నిస్వార్ధంగా నిర్వర్తించాలనీ మరియు ప్రతీ విద్యార్థి తమ జీవితానికి మార్గదర్శకుడైన తమ గురువును మరువరాదని, గురువు పట్ల ఎంతో భక్తి శ్రద్దలతో మెలగాలని ఆయన ఈ సంధర్భంగా చిన్నారులకు సందేశమిచ్చారు. రెజోనెన్స్ స్కూల్ శ్రీనగర్ విద్యార్థిని, విద్యార్థులను ఉత్తమ బావిభారత పౌరులుగా తీర్చిదిద్దడానికి దేశాభివృద్ధిలో ముందు వరుసలో నిలబెట్టడానికి మా అనుభవజ్ఞులైన ఉత్తమ ఉపాధ్యాయుల ద్వారా స్కూల్ యాజమాన్యం చక్కటి ప్రణాళికతో ముందుకు తీసుకెళ్తామని తెలియజేస్తూ అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని తెలిపారు. గొప్పతత్వ వేత్తగా పేరుపొంది భారత ప్రథమ పౌరుడిగా సేవలందించిన డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ మనదేశంలోనే కాదు ప్రపంచదేశాలలో కూడా తన ప్రతిభను చాటి, భారతదేశం గొప్పతనాన్ని ప్రపంచానికి తెలియజేశాడంటూ, జ్ఞాన సమాజ నిర్మాతలైనా ఉపాధ్యాయులందరికి అభినందలు, శుభాకాంక్షలు తెలియజేశారు. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ యాజమాన్యం, విద్యార్థులు టీచర్స్‌డే సందర్భంగా ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను ఎంతో గౌరవంతో సన్మానించి ఉపాధ్యాయ వృత్తి పట్ల అభిమానాన్ని చాటి ఉపాధ్యాయ బృందాన్ని ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు

# మణుగూరు వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం




**మణుగూరు సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి:** ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా నిష్ణాతులైన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు పొందిన ఉపాధ్యాయులను మణుగూరు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఘనంగా సన్మానించారు. జడ్పీ కో-ఎడ్యుకేషన్ పాఠశాలలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని, నవ సమాజ రూపశిల్పులు ఉపాధ్యాయులేనన్నారు. సర్వేపల్లి రాదాకృష్ణన్ ఉపాధ్యాయులందరూ ఆదర్శంగా తీసుకుని తమ వృత్తిలో మరింత అంకితభావంతో పనిచేసి విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేయాలన్నారు. అనంతరం విద్యావిభాగం ఆధ్వర్యంలో, వాసవీక్లబ్ ఆధ్వర్యంలో వేర్వేరుగా పలువురు ఉత్తమ అవార్డులు పొందిన, సీనియర్ ఉపాధ్యాయులను శాలువాలు, పుష్పగుచ్ఛం, మెమొంటోలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంఈఓ స్వర్ణజ్యోతి, మండల కాంగ్రెస్ నాయకులు గాండ్ల సురేశ్, బాబు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కో ఎడ్యుకేషన్ హెచ్‌ఎం నాగశ్రీ, ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, పరమయ్య, షేక్ మీరాహుస్సేన్, రామారావు, తోలం శ్రీనివాసరావు, రఘుమోహనరావు, స్వరూపారాణి, చాముండేశ్వరి, వాసవీక్లబ్ అధ్యక్షుడు శ్యామ్, ప్రతినిధులు బండారు నర్సింహారావు, కడవెండి విశ్వనాథ గుప్తా, వనమా లక్ష్మీనారాయణ గుప్తా, చిత్తలూరి రమేష్ బాబు,బొడ్డు పుల్లారావు, కంకటాల సాయికుమార్ ఉన్నారు

## ఉపన్యాసంలో తేజా రాంచరణ్‌కు బహుమతి



**అశ్వారావుపేట టౌన్ సెప్టెంబర్ 5 నవభూమి:** స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఇదే పాఠశాలకు చెందిన 6వ తరగతి చదివే విద్యార్థి కందికట్టు తేజా రాంచరణ్ అద్భుతంగా మాట్లాడి ఔరా అనిపించుకున్నాడు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను గురించి, గురువు గొప్పదనాన్ని గురించి విశ్లేషణ చేస్తూ చక్కని ఉపన్యాసం ఇచ్చాడు. స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ విద్యార్థిని అభినందించి బహుమతి అందచేసి విద్యార్థిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు ఎంతో గొప్పవారని ఈ విద్యార్థికి గొప్పభవిష్యత్తు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి ప్రసాదరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి హరిత, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## కళాకారిణిని సన్మానించిన ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్





**పాల్వంచ సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిది:** వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి పందిరి వద్ద శుక్రవారం జె సంతోషిమాత నాట్య నిలయం నుండి స్టేట్ అవార్డ్స్ పొందిన చిన్నారులు తో అత్యంత వైభవపేతంగా నైపుణ్యముతో చిన్నారులు భరతనాట్యం ప్రదర్శించారు. ఇంకొక గొప్పతనం ఏమిటంటే పార్వతీ పరమేశ్వరులు కైలాసం నుండి దిగివచ్చి నృత్యం చేశారా అన్న విధంగా చిన్నారులు నృత్య ప్రదర్శన చేశారు. చిన్నారులకు ఇంత అద్భుతమైన భరత నాట్య ప్రదర్శన నేర్పిన వరలక్ష్మి మేడంకు, సరస్వతి మాత వెండి విగ్రహమును ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ఆడెపు నాగరాజు భువన, చేతుల మీదుగా ఇచ్చి శాలువ కప్పి సన్మానం చేశారు. అలానే ఈ కార్యక్రమంలో జే సంతోషిమాత నాట్య నిలయం అధినేత వరలక్ష్మీ మేడం వృద్ధ కళాకారుల సహకారం కోసం జెఎస్ఎన్ అనే చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ఈ చారిటబుల్ ట్రస్ట్ బ్రోచర్ని వర్తక సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు చలవాది ప్రకాష్, ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి గూడెపు శ్రీనివాస్, ఉత్సవ కమిటీ మహిళా అధ్యక్షురాలు పెండ్యాల రోజాలక్ష్మి, రేపాక పద్మజ, ఉప్పు శెట్టి రాకేష్, గుబ్బ దుర్గ, పాల్గొన్నారు.

# నాణ్యమైన పనులతో నగరంలో సమర్థవంతమైన సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- శిధిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి ప్రతిపాదనలు అందించాలి
- ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకొనిపోకుండా చర్యలు తీసుకోవాలి
- ఖమ్మం నగరంలోని 57వ డివిజన్‌లో పర్యటించి శిధిలావస్థలో ఉన్న బాలకార్మిక ప్రత్యేక పాఠశాల భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్









**ఖమ్మం నవభూమి బ్యూరో, సెప్టెంబర్ 5:** ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలోని 57వ డివిజన్ లో కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రమణగుట్ట, వికలాంగుల కాలనీ ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. త్రాగునీరు, విద్యుత్, సైడ్ కాలువలు, డ్రైనేజి, రోడ్లు, ఖాళీ ప్రాంతాలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను చూసి చెత్త పేరుకొని పోకుండా ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని అధికారులకు ఆదేశించారు. ఖాళీ ప్రాంతాలలో నిలిచిన మురుగు నీటి పరిస్థితులను చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. వికలాంగుల కాలనీలో శిధిలావ్యస్థలో ఉన్న బాలకార్మిక ప్రత్యేక పాఠశాలను పరిశీలించారు. అక్కడే వున్న ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాల భవనం ను తొలగించి మొత్తం స్థలంలో ఆధునికమైన ప్లే స్కూల్, అంగన్వాడి కేంద్రం, పిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు చేయడానికి, కొత్త భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలను సమర్పించాలని మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ఇంగ్లీషు మీడియంలోని స్థానిక పిల్లలకు విద్యా బోధనకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో నీళు తొలగించాలని అన్నారు. దోమల లార్వా పెరగకుండా నివారించేందుకు నీటి నిల్వలపై అయిల్ బాల్స్, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

ఖాళీ ప్రైవేటు ప్లాట్లు, భూముల యాజమానులు తమ భూముల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగించకపోతే జరిమానాలు విధించి, ఆ డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ ఉండే గుంటలు పూడ్చాలని, సైడ్ కాల్వల నిర్మాణం సాధ్యంకాని చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా స్థానిక కార్పోరేటర్ రఫిదా బేగం ముస్తఫా, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన దీపంతో

## సమాజాన్ని సంస్కరించే ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవించాలి

- మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్ బాసిత్







**కొత్తగూడెం సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి:** ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ 12 వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్ లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, సమాజం లో ఎంత గొప్ప స్థానం లో ఉన్న, వారంతా ఒకప్పుడు ఓనమాలు నేర్చుకున్నది ఉపాధ్యాయుల వద్దనే అని, మీరు నేడు ఉన్న స్థాయి వారు ఇచ్చిన వరమేనని, కనుక మీరు ఎంత ఉన్నత స్థానంలో ఉన్న. ఉపాధ్యాయులను మాత్రం గౌరవించడం మరువరాదని కోరారు. నేడు విద్య వ్యాపార వస్తువు గా మారిపోయిందని ఉపాద్యా వృత్తి అంటే గౌరవం లేకుండా పోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులను సదా గౌరవం భావం తో చూస్తూ వారి వద్ద జ్ఞానాన్ని అర్థించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి దేశ సేవ చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల ఔన్నత్యాన్ని కీర్తిస్తూ తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో చేసిన ప్రసంగాలు, నృత్య ప్రదర్శనలు, నాటికలు అలరించాయి. ఆతరువాత విద్యార్థులు తమ తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు నీలా, లక్ష్మీ ప్రసన్న, నసరత్ సరస్వతీ, సల్మా, విజయ లక్ష్మి, జేఫీషా, ఖాజా, అనితా తదితరులు పాల్గొన్నారు.

# జమలాపురంలో అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన నిర్మలాకుమారి



**ఎర్రుపాలెం, నవభూమి, సెప్టెంబర్5:** మండల పరిధిలోని జమలాపురం గ్రామం ఎస్టి కాలనీలోని శ్రీ సంతు సేవాలాల్ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన గణేష్ పూజ వేదిక వద్ద శుక్రవారం ఖమ్మం కెఎన్ఆర్ గ్రానైట్స్ అధినేత తుళ్లూరు కోటేశ్వరరావు సతీమణి నిర్మలకుమారి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహా అన్న దాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా గ్రామంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని గణేష్ ఉత్సవాలు అత్యంత భక్తి భావాలతో గ్రామస్తులు జరుపుకుంటున్నారని ఆ భగవంతుడు అందర్నీ చల్లగాచూడాలని ఆకాంక్షించారు .అన్నదానం ఏర్పాటుచేసినగణేష్ ఉత్సవ కమిటీ సభ్యులను అభినందించారు. ఉత్సవ కమిటీ సభ్యులు నిర్మలకుమారిని ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం సొసైటీఅధ్యక్షుడు మూల్పూరి శ్రీనివాసరావు,గణేష్ కమిటీ సభ్యులు కుమారస్వామి,బాణావత్ శ్రీను,కార్ బాల్ బాలాజీ,వెంకటేష్,మూడ్ బాలాజీ,గోపి, మోటో,వెంకన్న,కమిటీ సభ్యులు,కాలనీ వాసులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహమ్మద్ ప్రవక్త మార్గం అనుసరణీయం

## మైనారిటీ యూత్ అధ్యక్షుడు మాజిద్ ఖురేషీ



**పాల్వంచ సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిది:** మహ్మద్ ప్రవక్త మార్గం యావత్ ప్రపంచానికి అనుసరణీయమని మైనారిటీ యూత్ అధ్య క్షులు ఎండీ మాజిద్ ఖురేషీ అన్నారు. మహమ్మద్ ప్రవక్త 1500 వ జన్మ దినాన్ని పురస్కరించుకొని మీలాదున్నబీ సందర్భంగా శుక్రవారం స్టానిక ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకు పాలు, పండ్లు అందజేసారు. అనంతరం మాజిద్ ఖురేషి మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త జీవితం మానవ హక్కులు సమానత్వపు న్యాయ విప్లవం, నేటి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గమని, ఆయన చూపిన మానవతా విలువలు బోధనలలోనే ఉన్నదని, వాటిని అనుసరిస్తే సమానత్వం, శాంతి, సోదరభావం కలిగిన సమాజాన్ని నిర్మించు కోగలుగుతామని అన్నారు. మహమ్మద్ ప్రవక్త చేసిన బోధనలు మానవాళి మొత్తానికి వర్తిస్తాయనీ, ఆయన సందేశం జాతి, మతం, వర్గం సరి హద్దులను దాటి విశ్వవ్యాప్త మానవ విలువలగా నిలిచిందని, అందుకే ఆయనను ముస్లింలు మాత్రమే కాకుండా ప్రపంచంలోని అసంఖ్యాక మంది మానవతా వాదులు కూడా గౌరవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వైధ్యులు డా. సోమరాజు దొర, మైనారిటీ నాయకులు గౌస్ పాషా, అబ్జల్, వలీ, షరీఫ్, జానీ, తదితరులు పాల్గొన్నారు.

# అధిక రేటుతో లడ్డును కైవసం చేసుకున్న కనకమామిడి బిక్షపతి

**రాజేంద్రనగర్ నవభూమి-** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని నర్ఖూడ గ్రామంలో గురువారం సాయంత్రం రోజున లడ్డువేలం లో పాల్గొన్న కనకమామిడి బిక్షపతి లడ్డు వేలంలో నాలుగు లక్షల 67 వేల రూపాయలతో లడ్డును కైవసం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో కెవిఎం బ్రదర్స్ ఆధ్వర్యంలో గణనాథుని యొక్క లడ్డును అధికంగా ధర పలికింది కనకమామిడి కృష్ణ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లడ్డూ వేలంలో పాల్గొంటామన్నారు

# దమ్మపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా దొడ్డా రమేష్

## ■ ఇది ఉద్యమ బిడ్డకు దక్కిన గౌరవం పార్టీ శ్రేణులు








**దమ్మపేట సెప్టెంబర్ 5 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష పదవి ఖాళీ ఏర్పడడంతో ప్రస్తుత కార్యదర్శి దొడ్డా రమేష్ ను జిల్లా పార్టీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ప్రకటించడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు సహకారంతో జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రకటించడం జరిగింది. దొడ్డ రమేష్ దమ్మపేట మండలం మద్దులగూడెం గ్రామం విద్యావంతుడు రాజకీయాలకు ఆకర్షితుడే 2009 లో అప్పటి తెరాస (బీ ఆర్ఎస్) పార్టీలో చేరి పార్టీ కార్యక్రమాలలో ఉద్యమ కార్యకలాపాలలో నిత్యం పాల్గొనేవాడు. దమ్మపేట మండల జేఏసీ కన్వీనర్ గా పనిచేశాడు అదేవిధంగా పార్టీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడిగా పనిచేశారు మరియు టిఆర్ఎస్ పార్టీ మండల సెక్రెటరీగా గత రెండు దఫాలుగా పనిచేస్తున్నారు. పరిస్థితులు ఎలా ఉన్నా కష్టపడే తత్వం నమ్మిన వారికి అండగా నిలబడే వ్యక్తిత్వం పార్టీకి విధేయుడుగా పేరు ఉండడం ఉద్యమంలో ఎన్నో కేసులు నమోదయ్యాయి అయినా ఎక్కడ వెనకడుగు వేయని మొండితనం ఆయనని ఈరోజు పలు రకాల పదవులకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యే విధంగా చేశాయి. ఆయన ఎన్నిక పట్ల నియోజకవర్గ మరియు మండల నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఒక ఉద్యమకారుడుకి ఉద్యమ బిడ్డకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాము అని తెలియజేశారు.

# తల్లాడ మండల కేంద్రంలో ఘనంగా గణనాధుని ఊరేగింపు



**తల్లాడ, నవభూమి, సెప్టెంబర్ 5:** తల్లాడ మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం, శ్రీనగర్ కాలనీవాసుల భారీ విగ్రహాలతో ఊరేగింపు భారీగా తరలివచ్చిన భక్తజన సందోహం తల్లాడ మండల కేంద్రంలో గురువారం రాత్రి వివిధ గణేష్ ఉత్సవాల కమిటీ నేతృత్వంలో జరిగిన వినాయక ఊరేగింపు అంగరంగా వైభవంగా జరిగింది. తల్లాడ పట్టణంలో వివిధ ప్రాంతాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కమిటీ నేతృత్వంలో రోజువారి పూజ ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాలు కాకుండా వివిధ రకాల సాంస్కృతిక తదితర కార్యక్రమంలో ఉత్సవ కమిటీలు నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలు భక్తులలో ఆధ్యాత్మిక చింతన పెంపొందించడానికి , సాంస్కృతిక తదితర కార్యక్రమంలో మానసిక ఉల్లాసాన్ని కూడా అందించాయి. చివరి రోజున ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కలశపూజ అనంతరం కలశాన్ని తల్లాడ ప్రధాన కూడలిలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం గణేష్ నిమజ్జన కార్యక్రమంలో అశేష భక్త సందోహంతో డిజె సాంగ్స్ తో కోలాటాలు నృత్యాలతో జై బోలో గణేష్ మహరాజ్ కి జై అనే నినాదాలతో పట్టణ పురవీధులు ఆహ్లాదకర వాతావరణంలో ఆ గణనాథుని శోభయాత్ర ఎంత వైభవంగా అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు నంబూరు మోహన్ రావు,ఆనుములు సర్వేశ్వరరావు, జవ్వాజి నగేష్, కేతేపల్లి భాస్కరరావు, పసుమర్తి కాశీ విశ్వనాథం, లగడపాటి నెహ్రూ, కనకయ్య, బాబు, వేమి శెట్టి శంకర్, మణికంఠ, రామారావు, కొత్తూరు సతీష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. శ్రీనగర్ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, పెరిక చిన్నబ్బాయి, కోడూరి రాము, షేక్ బాషా, సుధా నాయుడు, గోవిందరావు, ప్రభాకర్ రావు, నరసింహారావు, నాగేశ్వరరావు, తదితరులుఈ, ఈ గణేష్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.













# మహమ్మద్ ప్రవక్త ఆశయాల సాధనే ప్రతి ముస్లిం ప్రధాన లక్ష్యం కావాలి

- జామే మజిద్ కమిటీ అధ్యక్షులు ఎం డి. ఫయాజ్ ఉల్ హుస్సేన్
- పాల్వంచలో ఘనంగా మిలాదున్నబి వేడుకలు
- ఉహించని రితిలో శాంతి ప్రదర్శన
- పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**పాల్వంచ సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిది:** మొహమ్మద్ ప్రవక్త ఆశయాల సాధనే ప్రతి ముస్లిం ప్రధాన లక్ష్యం కావాలని, ఉర్దూ ఘర్ చైర్మన్, జామే మజిద్ కమిటీ అధ్యక్షులు ఎం డి. ఫయాజ్ ఉల్ హుస్సేన్ అన్నారు. మొహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా శుక్రవారం పట్టణ పరిధి లోగల అబ్దుల్ కలాం టవర్ కు సమీపంలో ఉన్న జామే మసీద్ లో మిలాదున్నభి వేడుకలను అత్యంత భక్తి శ్రద్దలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చేసే ప్రత్యేక నమాజుల అనంతరం, పట్టణం లో ఉన్న పలు మజీద్ లకు చెందిన ముస్లింలు ప్రధాన మజీద్ అయిన జామే మజీద్ కు చేరుకొని ప్రత్యేక కార్యక్రమం లో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో సుమారు పది కిలోమీటర్ల మేరకు జులుసే మొహమ్మది (శాంతి ప్రదర్శన) నిర్వహించారు. జామే మజీద్ మౌలానా సర్ఫరాజ్ ఆలం ఖాద్రి ఆధ్వర్యంలో, జామే మసీద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, ఇబ్రహీం ల నేత్రుత్వంలో భారీ శాంతి ప్రదర్శన నిర్వహించారు. స్థానిక జామే మజీద్ నుండి ప్రారంభమైన శాంతి ప్రదర్శన శాస్త్రీ రోడ్డు, అప్సరా సెంటర్, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్, బస్టాండ్, బీసీఎం రోడ్, అంబేద్కర్ సెంటర్, కిన్నెరసాని రోడ్ మీదుగా ప్రదర్శన తిరిగి మజీద్ కు చేరుకుంది. ఈ సందర్భంగా నటరాజ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఫయాజ్ మాట్లాడుతూ సుమారు 1500సంవత్సరాల క్రితం మొహమ్మద్ ప్రవక్త జన్మించారని అన్నారు.ఆ నాడు ఉన్న పరిస్థితులకు అనుగుణంగా, మేసులు కుంటూ, వక్రమార్గన వెళుతున్న ఎందరిని సక్రమార్గన నడిపించిన ధీ శాలి ప్రవక్త అన్నారు. బానిసను సోదరుడిగా చూడమని, వారిని విముక్తి చేయటం గొప్ప పుణ్య మని ప్రవక్త బోదించారన్నారు. మొహమ్మద్ ప్రవక్త కేవలం ఆధ్యాత్మిక నాయకుడే కాదు, సమాజ నిర్మాత కూడ అన్నారు. అంతే కాకుండా భిన్న మతాలు, వర్గాలు కలిసి కట్టుగా జీవించగలరని ఆయన ఆచరణలో





నిరూపించ గాలిగారన్నారు.

అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త సమాజానికి చేసిన బోధనలు కేవలం ముస్లింలకే పరిమితం కావని, అవి సర్వ మానవళి అందరికి వర్తిస్థాయన్నారు. మానవళి విమోచకుడిగా, నాయ్యం, సమానత్వం, దయ, కరుణలకు ప్రతి రూపంగా ప్రవక్త 1500 సంవత్సరాల క్రితం జన్మించారన్నారు. మానవులందరు దేవుని దృష్టిలో సమానులే, ఎవరికీ ఎవరిపై ఎలాంటి అదిఖ్యత లేదని నిరూపించిన వ్యక్తి ప్రవక్త అన్నారు. అయన యుూద్దాన్ని కాకుండా శాంతిని ప్రొచాహించేవారని అన్నారు. ఈ కార్యక్రమం లో మజీద్ కమిటీ కార్యదర్శి ఎం డి ఇబ్రహీం ఖురేషి, కోశాధికారి ఎస్ కె మీరా సాహెబ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఎం డి. జైనుల్లా బుద్దీన్, కమిటీ భాద్యులు ఎండి అక్బర్, రహీం, మౌలానా, మస్తాన్, పలు మసీదులకు చెందిన మౌజన్లు,







ఇమాములు, ముస్లిం యూత్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతి ప్రదర్శన సాఫీ గా సాగేందుకు సహకరించిన పాల్వంచ పోలీస్ అధికారులకు, సిబ్బందికి కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

## విశ్వబ్రాహ్మణ ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 5:** ఖమ్మంలో వివిధ పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న విశ్వబ్రాహ్మణ ఉపాధ్యాయులను సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఖమ్మం నగర విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గాంధీ చౌక్ లోని వర్త సంఘ భవనంలో ఖమ్మం నగర విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గౌరోజు వసంతబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఇనుగుర్తి శ్రీనివాసాచారి, ఎలక్ట్రిసిటీ ఎస్ ఈ బాణాల శ్రీనివాసచారి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణమాచారి, జిల్లా అధ్యక్షులు అద్దంకి నాగేశ్వరరావు, ఇనుగుర్తి వెంకటేశ్వర్లు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులుగా ఉపాధ్యాయ వృత్తిలో రాణించటం గర్వకారణం అన్నారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మలకు ప్రభుత్వం నుంచి అందించే సంక్షేమ ఫలాలను అందే విధంగా కృషి చేయాలని ఆ విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. విశ్వబ్రాహ్మణులు అందరూ సంఘటితంగా ఉండి అన్ని రంగాలలో రాణించాలన్నారు. కార్యక్రమంలో బాధ్యులు కడలి పరబ్రహ్మం, సురోజు సత్యనారాయణ, సిహెచ్ పుల్లయ్య, బాణాల వీర బ్రహ్మాచారి, ప్రసాద చారి, లక్ష్మణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చేతుల మీదుగా జిపిఓగా నియమాక పత్రం అందుకున్న బాబా





**ఎర్రుపాలెం, నవభూమి, సెప్టెంబర్ 5 :** ఎర్రుపాలెం తహసిల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తన్న షేక్ ఖజానజరుద్దిన్ బాబా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా జిపిఓగా నియమాకపత్రాన్ని అందుకున్నారు. ఇటీవల ప్రభుత్వంనిర్వహించిన జిపిఓ పరీక్షల్లో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 56 ర్యాంక్,ఖమ్మం జిల్లాలో మొదటి ర్యాంక్ సాధించి గురువారం హైదరాబాద్ లో జరిగినకార్యక్రమంలో జీపీవోగానియమాక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా బాబాకి తాసిల్దార్ ఉషా శారద,ఆర్ఐ లు రవికుమార్,జగదీష్,సర్వేయర్ రాజ శేఖర్ ,సురేష్,షఫీ,జానీ,వెంకటేశ్వరరావు, శేషయ్య,వరలక్ష్మి,తదితర కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు

## ఘనంగా ఈద్ మిలాద్-ఉన్-నబి వేడుకలు




**ఏర్రుపాలెం,నవభూమి,సెప్టెంబర్ 5:** ఎర్రు పాలెం మండలంలో ఈద్ మిలాద్ ఉన్ నబి పండుగసందర్భంగా గురువారం ముస్లింమత పెద్దలు, సోదర సోదరీ మణులు మసీదు వద్ద కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మహమ్మద్ ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా ఈద్ మిలాద్ ఉన్ నబి పండుగను జరుపుకున్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు అందరికీ ఆచరణీయమని సర్వశక్తివంతుడైన అల్లా ఆశీర్వాదం ప్రతి ఒక్కరికి ఉండాలని ముస్లిం మత పెద్దలు కోరారు. ముస్లిం సోదరలకు స్నేహితులు, శ్రేయోభిలాషులు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఈద్ మిలాద్ ఉన్ నబి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్య క్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్ ఇస్మాయిల్,షేక్ మస్తాన్ వలి, షేక్ నాగుల మీరా,బాజీ, సుల్తాన్,మీరా, మస్తాన్,ఎండి గౌసుద్దీన్, బాబు ఖాన్, లాలు ,జానీ, భాష, సుభాని, నజీర్, హిమాంషా, షఫీ,బాబా,జానీ తదితరులు పాల్గొన్నారు.

## బండి రమేష్ సమక్షంలో వీరన్న బాబు జన్మదిన వేడుకలు

**కూకట్‌పల్లి, నవభూమి ప్రతినిధి, సెప్టెంబర్ 5:** ఫతేనగర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకుడు వి. వీరన్న బాబు పుట్టినరోజు వేడుకలు శుక్రవారం రోజున కూకట్ పల్లి శ్రీ హేమ దుర్గ భవన్‌లో ఘనంగా జరిగాయి. కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో రమేష్ కేక్ కట్ చేసి వీరన్న బాబుకు శుభాకాంక్షలు తెలిపారు.

# అద్భుతం పర్యావరణ సందేశం

## పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో
## 8.2 అడుగుల భారీ మట్టి విగ్రహం ఏర్పాటు





**కొత్తగూడెం సెప్టెంబర్ 5 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం మేదరబస్తీ విరాట్ నగర్ లో గల విశ్వబ్రాహ్మణ సత్రంలో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా శనివారం సందర్శించారు. పర్యావరణ పరిరక్షణ సందేశాత్మకంగా, మన రాష్ట్రం లోని అతిపెద్దదైన 8.2 అడుగుల భారీ మట్టి విగ్రహం ఏర్పాటు చేసిన బ్రహ్మశ్రీ కందుకూరి శివప్రసాద్ అధ్యక్షతలోని కొత్తగూడెం కార్యవర్గాన్ని అభినందించారు. విగ్రహం శిల్పి... "కాన్సెప్ట్ ఆర్టిస్ట్" బ్రహ్మశ్రీ కందుకూరి సంతోష్ రాజ్ నేటి యువతకి ఆదర్శమని ప్రశంసించారు. మట్టి గణపతి సన్నిధిలో కుంకుమ పూజ చేసుకుంటున్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. శిల్పి సంతోష్ రాజ్ ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేస్తూ. మన పండగలు అన్నీ .సకల, ప్రాణికోటికి ఆధారమైన ప్రకృతికి మేలు చేసే సాంప్రదాయక ఆచారాలతో నిండి ఉంటాయని, కానీ నేటి నాగరిక ప్రపంచంలో "పెద్ద విగ్రహాలు" అంటూ, వాటిని సౌకర్యంగా తయారు చేయడానికి ప్రకృతికి హానికరమైన పదార్థాలు (ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్)తో తయారుచేసి ప్రకృతికి తద్వారా ప్రాణికోటికి తగని హాని తలపెడుతున్నారనీ.., అందుకే.., పెద్ద విగ్రహాలు సైతం మట్టితో పర్యావరణహితంగా చేయవచ్చు నని సందేశాన్ని ఇవ్వడం కోసమే తాను గత సంవత్సరం నుండి కొత్తగూడెం పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం వారి సౌజన్యంతో ఇంత పెద్ద ప్రయత్నాన్ని చేసే సాహసం చేశాననీ, విశ్వాసంతో ప్రకృతి కోసం చేసే మంచి పనికి భగవంతుని సహకారం ఉంటుందని నేను చేసిన ప్రయత్నానికి ఫలితంగా వచ్చిన "శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి రూపం" ప్రకటిస్తోంది" అన్నారు. అతి తక్కువ సమయంలో విగ్రహం తయారీలో సహకరించిన కోడూరి వెంకట్ తంగెడ పవన్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మాట్లాడుతూ యువత సంతోష్ రాజ్ ని స్పూర్తిగా తీసుకొని ప్రపంచ మానవాళి క్షేమం కోసం పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా నూతన ఆలోచనలు చేయాలని పిలుపునిచ్చారు.

## నేడు బార్ అండ్ రెస్టారెంట్లు బంద్
### : పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం క్రైం, నవభూమి, సెప్టెంబర్ 5:** గణేష్ సందర్భంగా ఈ నెల 6న కమిషనరేట్ పరిధిలో మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 6 ఉదయం 6:00 గంటల నుండి సెప్టెంబర్ 7 ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు (మద్యం దుకాణాలు) మద్యం సరఫరా చేసే బార్ అండ్ రెస్టారెంట్లు, క్లబ్‌లు, హోటళ్ళు మూసివేయాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆర్థిక సాయం



**కారేపల్లి, నవభూమి, సెప్టెంబర్05:** కారేపల్లి లో అనారోగ్యంతో మృతి చెందిన ఆటో డ్రైవర్ తురక సర్వేశ్వరరావు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మేదరి వీర ప్రతాప్ (టోనీ) శుక్రవారం ఆర్థిక సాయం చేశారు. వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆదేశాలతో ఆటో డ్రైవర్ కుటుంబానికి రూ. 5000 లను వీర ప్రతాప్ అందజేశారు. సర్వేశ్వరరావు మృత దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అందరితో కడివిడిగా ఉంటూ సహ సహకారాలందించే సర్వేశ్వరరావు మృతి కుటుంబానికే కాక ఆటో డ్రైవర్ల మిత్రులకు తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు నాగవెల్లి ప్రభాకర్, షఫీ, నాగేశ్వరరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు స్వరూపను సన్మానించిన బేబీమూన్ కరస్పాండెంట్ కేశా వీరన్న




**ఖమ్మం, నవభూమి సెప్టెంబర్ 5:** ఖమ్మం నగరంలోని బేబీ మూన్ హైస్కూల్లో పాధ్యాయురాలుగా చేస్తున్న చెరుకుపల్లి స్వరూపని పాఠశాల కరస్పాండెంట్ కేసా వీరన్న ఘనంగా సన్మానించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ మూర్తి జన్మదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక బేబీ మూన్ పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు చెరుకుపల్లి స్వరూప ని పాఠశాల కరస్పాండెంట్ కేశ వీరన్న , డైరెక్టర్ కేసా భాస్కరరావు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ఉపాధ్యాయురాలు వేలాదిమంది విద్యార్థులకు ఉన్నతమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ, విద్యార్థులలో క్రమశిక్షణ, బాధ్యతయుత తత్వాన్ని నేర్పించి తన బోధన వృత్తికే గౌరవం తెచ్చారని కొనియాడారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల ఉపాధ్యాయులను అభినందించారు.

## 'విద్యా వినయ సంపన్నే' అని అంటారు గదా!



**తిరుమలాయపాలెం నవభూమి సెప్టెంబర్ 05–** వివేకం తో గూడిన విద్య వినయాన్ని , సంపదల్ని ఇస్తుంది. ఆనాటి ఉపాధ్యాయులు, ఎటువంటి స్వార్థం లేకుండా, విద్యార్థులను తమ స్వంత పిల్లలుగా భావించి,పవిత్రమైన విద్యని బోధించి దేశ పౌరులుగా తీర్చి దిద్దారు. విద్యార్థులు కూడా అదే పవిత్రత తో పెద్దలను, ఉపాధ్యాయులను గురువులుగా గౌరవిస్తూ, చక్కటివిద్య నేర్చుకొని గొప్ప గొప్ప పదవులను, ఉద్యోగాలను పొంది,దేశానికి సేవలందిస్తూ జీవనం చేసి తరించారు. ఆ నాటికీ,ఈ నాటికీ ఎంత తేడా? ఆనాడు విద్యనమ్ముకొని(విద్యని నమ్ముకొని) ఉపాధ్యాయులు పవిత్ర జీవనాన్ని గడిపారు. ఈనాడు? విద్యనమ్ముకొని (విద్యని అమ్ముకొని,విలాసం గా జీవిస్తున్నారు.) 3,4 దశాబ్దాలకే అంతా మారి పోయింది.విద్య కూడా అంగట్లో వస్తువుగా మారి,కనుక్కొనే పరి స్థితి కి దిగ జారింది.ఇక ఉపాధ్యాయుల సంగతి చెప్పనక్కర లేదు. ఎన్ని దారుణాలు? ఎన్ని అక్రమాలు? ఇంట్లో తల్లి దండ్రులే, పిల్లల్ని అర్థాన్నంగా పెంచుతూ,స్కూళ్లకి పంపుతున్నారు. మంచివిద్యా విధానం తో తీర్చి దిద్ద వలసిన ఉపాధ్యాయులే అధర్మ మార్గాన నడుస్తుంటే ? ఇక యువత, ఏం బాగు పడతారు? దేశాభి వృద్ధి ఎలా జరుగుతుంది? అంటే నేను అందర్నీ కలిపి అనటం లేదు. మూడు వంతులు చెడ్డవారు వున్నా, ఒక వంతు మాత్రం ఇంకా ధర్మ మార్గాన నడుస్తున్నారనే చెప్పాలి.అలాంటి వారిని వెళ్ల లో లెక్క పెట్టుకోవాల్సిందే! ఒకప్పుడు సర్కారు బడులు, ఉపాధ్యాయులు బ్రాహ్మణులే ఎక్కువ శాతం వుండేవారు. అప్పటి పాఠ్య పుస్తకాల్లో రాజుల చరిత్రలు, మహనీయుల మాటలు,శతక పద్యాలు , నీతి బోధలు తెలియ జేసే కథలు ఎన్నో ఉండేవి. వాటి స్ఫూర్తితో ఎందరో గొప్ప వాళ్ళయారు. దేశం సుభిక్షం గా పాలించారు. రాను రాను డిజిటల్ దేశమైంది. కంప్యూటర్ యుగంలో డబ్బు సంపాదనే ముఖ్యమైంది. రూపాయి విలువ పడిపోయింది. ప్రయివేట్ బడులే పెరిగాయి. మళ్లీ, ఈ వ్యవస్థ మారి, సర్కారు గుర్తించి, బ్రాహ్మణులకు ఉపాధ్యాయ వృత్తి, ఉద్యోగాలిచ్చి, గౌరవిస్తే? పిల్లల్ని, వాళ్ళ తల్లి దండ్రులని మంచి బోధన తో మార్చి కొందరన్నా దేశ పౌరులుగా తయారు చేయవచ్చు. పొరుగు దేశాల ఆగడాలను అరికట్టవచ్చు. దేశం సుభిక్షమై రామ రాజ్యమవుతుంది. ఆ రోజుల్ని చూస్తామా? ఏమో? సర్వే జనాః సుఖినో భవంతు!! అన్నపూర్ణ, కొలిపాక. శివ చైతన్య ట్రస్టు!హైదరాబాద్! ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.!!

## చిన్నారి కేసోజు జ్ఞానవిక చేయూతనిచ్చిన నేస్తం చారిటబుల్ ట్రస్ట్

**బూర్గంపాడు సెప్టెంబర్ 5 నవభూమి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం అశ్వాపురం బుడుగు బజార్ కు చెందిన కేసోజు జ్ఞానవిక వయస్సు 4 నెలల పాపకు రూ.10 వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ పాప తల్లిదండ్రులు కేసోజు కృష్ణమాచారి, రేవతి. ఇతను ప్రయివేట్ కార్యాలయంలో గుమస్తాగా పనిచేస్తున్నాడు. వీరికి మొదటి సంతానంగా ఆడపిల్ల పుట్టడంతో వారి ఇంటికి మహాలక్ష్మి వచ్చిందని ఎంతో సంతోషంగా వున్నారు. వారి సంతోషాన్ని ఓర్వ లేని విధి చిన్న చూపుతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం ఏర్పడింది. గత సోమవారం రోజున చిన్నారి జ్ఞానవిక తీవ్ర అనారోగ్యంగా ఉండటం వలన భద్రాచలం లోని ప్రయివేట్ హాస్పిటల్ కు తీసుకెళ్లారు. అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు పాప కు పిట్స్ వచ్చాయి మీరు తెలుసుకోలేక పోయారు. హాస్పిటల్ కు రావడానికి ఇంత సమయం ఆలస్యం అయినందున పిట్స్ వలన శ్వాస తీసుకోలేక పోవడం కారణంగా కిడ్నీ,లివర్ మరియు ఊపిరితిత్తులు ఇన్ఫెక్షన్ వచ్చింది అన్నారు. సోమవారం నుండి బుధవారం వరకు రెండు రోజులు వైద్యం చేసిన కానీ పాప పరిస్థితి మెరుగు పడకపోవడంతో వెంటనే హైదరాబాద్ తీసుకెళ్ళమని చెప్పడంతో వెంటిలేటర్ సహాయం తో వెళ్ళవలసిన పరిస్థితి కారణంగా హైదరాబాద్ వరకు ప్రయాణం కష్టమని భావించిన తల్లిదండ్రులు దగ్గరగా ఉంటుందని విజయవాడ లోని ప్రయివేట్ హాస్పిటల్ లో కు వెళ్ళడం జరిగింది.ప్రస్తుతం పాప జ్ఞానవిక పరిస్థితి విషమంగా ఉన్నందున వెంటిలేటర్ పై చికిత్స అందిస్తున్నారు. ఒక్క రోజుకు లక్ష రూపాయలు వరకు ఖర్చు అవ్వడంతో ఆర్థిక స్తోమత లేని కారణంగా పాప తల్లిదండ్రులు కేసోజు కృష్ణమాచారి, రేవతి దాతలు సహాయం చేయాలని వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి మాట్లాడుతూ నాకు ఈ విషయం స్నేహితుడి ద్వార తెలిసిన వెంటనే పాప తండ్రి కృష్ణమాచారి గారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవడం జరిగిందని, వారి కుటుంబ సభ్యుల రోదన హృదయ విధారకంగా వుందని అందుకే వెంటనే స్పందించి చిన్నారి జ్ఞానవిక వైద్యం కోసం నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున రూ.10,000లు ఆర్థిక సహాయంను ఫోన్ పే ద్వార కృష్ణమాచారికి పంపించామని చెప్పడం జరిగింది. అంతేకాకుండా ఎవ్వరైనా దాతలు వుంటే చిన్నారి జ్ఞానవిక కు ఆర్థిక సహాయం అందించి ప్రాణ భిక్ష ప్రసాదించాలని వారి కుటుంబ సభ్యులు తరుపున,నేస్తం ట్రస్ట్ తరుపున కోరడం జరిగింది.